
# వర్షం



పాలడుగు వెంకటేశ్వరరావు

జోరున వర్షం కురుస్తూ వుంది

కుండల్తో కసిగా దిమ్మరిస్తూ వున్న ఆ వర్షంలో, కొండల మధ్యన, అడవి ప్రదేశంలో, ఒంటరిగా నిలుచుని వున్న ఇన్స్పెక్షన్ బంగళాలో, దొరగారు దిగివున్నారు దొరగారికి తెగ చిరాగ్గా వుంది; అడవిలో షూటింగ్‌కని వచ్చి నాలుగు రోజులయింది పని జరగలేదు వచ్చినప్పటి నుంచీ ఒకటే మబ్బులు. ఆర్టిస్టులూ, టెక్నికల్ స్టాఫూ, తమకేం పట్టనట్టు, వాతావరణాన్ని, మందుగొట్టి ఎంజాయ్ చేస్తున్నారు, నాలుగు రోజుల నుంచీ ఎవడి నొప్పి గురించి ఎవడికీ బాధ ?

సిగరెట్ కాలుస్తూ, చిరాగ్గా వరండాలోకి వచ్చారు, దొరగారు అందుక్కారణం వుంది బెల్‌గొట్టి కుర్రాడ్ని పిలిచి, ఫారెన్ మందు తెమ్మన్నారు దొరగారు, అంతకు ముందే

''అయిపోయిందండి'' అన్నాడు, భయం భయంగా

''నాన్సెన్స్ పోనీ, చికెనూ పరోటాలూ తీసుకునిరా బాగా ఆకలిగా వుంది ''

''అవీ లేవండి ''

''డాంఫూల్ ! మరి ఏమున్నాయిరా ?''

''ఏమీ లేవండి అంతా బాగా జరిగితే, మనం ఈపాటికి బెజవాడలో డిన్నర్ తీసుకుని రయిల్లో ప్రయాణం చేస్తూ వుండాలండి ఈ

## ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

### శ్రీనివాస్ – భువనేశ్వర్

కొందరి ఆదర్శాలు పుస్తకాలలో అందమైన అక్షరాలకే పరిమితాలా?

★ అది వాళ్ల ఖర్మ ఆదర్శాలు అందుకో కలవిగా వుండాలి

### పి. ఎస్. వి. – శృంగవరపుకోట

మీ ప్రశ్నావళీ చూసేది ముందు పత్రికలో అరె – అప్పుడే అయిపోయిందా? మరో పేజీ కేటాయిస్తే బాగుంటుందేమో అన్పిస్తోంది

★ ఇంకాస్త తినాలని వుండగానే - తినడం ఆపడం - ఆరోగ్య లక్షణం అనేవాడు మా పెద్ద మావయ్య అప్పుడే తిన్నది రుచిగా కూడా తోస్తుందిట!

### ఎం. ఎస్. వి. ఆర్. – బరంపురం

ప్రశ్నావళిలో ఎప్పుడూ ప్రేమలూ పెళ్లిళ్లూ అని వుంటాయి అదీ తప్ప యింకో ధ్యాస లేదా?

★ నాకుంది మీకూ ఉందా?!

### పి. డి. – విశాఖపట్నం

అక్కయ్యా స్త్రీ సృష్టికి మూలం అంటారు – ఇది ఎంత వరకు నిజం?

★ పూర్తిగా నిజం సందేహం దేనికి?

పూలని మాలకడుతున్నప్పుడు ఏ స్త్రీకైనా పుష్ప విలాపం గుర్తుకు వస్తుందా?

★ వాళ్లకేం పిచ్చా? వెర్రా?!

ఎ ఎస్ – దొడ్డిపట్ల

మనిషి జీవించేది ఎందుకు ?

★ ముగింపు వచ్చే దాకా సాగాలి కనుక!

### వి. కె. ఆర్. – చౌటువాడ

జీవితంలో విలువైనది ఏమిటి చెప్పండి?

★ జీవితమే విలువైనది దాన్ని మనం వినియోగించేదాన్ని పట్టి దాని విలువ పెరగడం తరగడం జరుగుతూ వుంటుంది

### రమేష్ – ఉరవకొండ

సామాన్య మానవుల జీవితం చాలా కష్టంగా వుంది ఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు కారణం?

★ వీళ్లేం చెయ్యలేరని తెలిసి

### ఎ. ఎన్ ఎం – పనపాకం

ఆస్తి అంతస్తు చూసి ప్రేమించే ప్రేమ నిజమైన ప్రేమా?

★ అదీ ప్రేమ కాదు కట్నం కానుకలు వచ్చాయి పిల్లని ప్రేమించాననడమూ ప్రేమ కాదు

### కె. కె. – బెండమూర్లంక

కన్యాశుల్కం మళ్లీ వస్తే?

★ ఎక్కువ డబ్బిచ్చిన వాడికి పిల్ల నమ్ముతారు!

### ఆర్. కె. – వెంకటాపురం

మీరు ఆడదాని తప్పు వున్నా ఆడదాన్నే సమర్థిస్తారు

★ ఆడది తప్పు చేస్తే – సవాలక్ష కారణాలుంటాయి మగవాడలాంటి పని సరదాక్కూడ చేస్తాడు!

(66వ పేజీ చూడండి)

వర్షం వలన మొత్తం ప్రోగ్రాం అప్‌సెట్ అయింది సార్ ''

దొరగారు పళ్ళు కొరుక్కుని— ''ఎక్కడన్నా ఏమన్నా దొరుకుతుందేమో చూసిరా' అన్నారు

''మన హీరోగారు చెప్పగా ఆ పనీ ఇందాకే చేసానండీ అసలు ఇక్కడ ఏం దొరకవండీ మనం తెచ్చుకున్నవాట్నే అన్నింట్నీ మనవాళ్ళు వూదేసారండీ'' అన్నాడు కుర్రాడు వినయంగా, తన తప్పేం లేదన్నట్లు

''రాస్కెల్, గెటవుట్ '' అని అరిచి, దొరగారు చిందులు వేయగా, ఆ కుర్రాడు పారిపోయాడు కసిగా సిగరెట్ పీలుస్తూ, వరండాలోకి వచ్చిన దొరగారి కళ్ళకి, ఆ వరండా, ఒక మూల వొదిగి కూర్చుని, చలికి వణికిపోతూ వున్న, ఒక ఆడదీ, ఒక మగాడూ, పిల్లా కనపడ్డారు తిక్కరేగి చిందులు వేయగా 'ఎవర్రా మీరూ ?' బిగ్గరగా అరిచారు దొరవారు ఆ అరుపుకి వాళ్ళు మరింతగా వణికిపోయారు నోట మాట రాక బిత్తరమాపులు చూసారు కుర్రాడ్ని పిలిచి, బూతులు తిట్టి, వాళ్ళని, ఆ దొంగ రాస్కెల్సుని, మెడబట్టి అవతలకి గెంటమని ఆర్డరు వేసారు దొరగారు, కోపంగా

''సార్ ఆ పిల్లదానికి వంట్లో నలతగా వుందట ఈ చుట్టుప్రక్కల తల దాచుకోవటానికి ఇంకే చోటూ లేదు వర్షం దంచికొడుతూ వుందండి పాపం నన్నడిగారు, జాలిపడి సరేనన్నానండి ''

''స్టుపిడ్ ! నోర్మూసుకుని నేను చెప్పిన పనిచెయ్ '' దొరగారు గర్జించారు నోర్మూసుకుని, దొరగారు చెప్పినట్లే వాళ్ళని ఆ వర్షంలోకి వెళ్ళగొట్టాడు, దొరగారు జీతమిచ్చి పెట్టుకున్న ఆ కుర్రోడు

ఆ రాత్రంతా కడవలతో దిమ్మరించినట్లు వర్షం కురుస్తూనే వుంది దొరవారికి నిద్ర పట్టలేదు కడుపులో ఆకలి చెలరేగింది కారు పంపించి, ఎంత ఖర్చయినా సరే, విశాఖపట్నం పంపించి తెప్పించుకుందామంటే, వాగులు పొంగి, రోడ్లు బందయ్యాయని తెలిసింది ! మెద్రాసులో నాలుగు బంగళాలూ, మూడు పెద్ద వ్యాపారాలూ, బ్యాంకుల్లో మూల్గుతున్న కోట్ల డబ్బూ! ఎన్ని వుండి ఏం లాభం ? ఈ రోజున తను ఆకలితో నకనకలాడమని రాసిపెట్టి వుంది! ఆకలికి అల్లాడి, దిగులుతో కన్నీరు పెట్టారు దొరవారు ! గిలగిలలాడారు ! విచిత్రమయిన విధి వైపరీత్యం ! డాం ది హెల్ !

భళ్ళున తెల్లవారింది ఆకలి కడుపులో భగ్గున మండుతూ వుండగా, నిద్రలేక ఎర్రబడి మండుతూ వున్న కళ్ళతో గదితలుపులు తీసుకుని వరండాలోకి వచ్చారు దొరగారు

వర్షం వెలిసింది ! అల్లంత దూరంలో చెట్టుక్రింద మూడు రాళ్ళ మధ్య, పొయ్యి వెలుగుతూ వుంది మాసిన గుడ్డల మూట లోపల్నుంచి, పెనం తీసి పొయ్యిమీద పెట్టాడు మగాడు ఆ మూటలోనుండే పొట్లంతీసి పిండి కలిపింది ఆడది అరచేతుల మధ్య వత్తి, రొట్టెల్ని పెనం మీద కాల్చాడు మగాడు ఆ రొట్టెల్ని నవ్వుతూ గలగల కబుర్లు చెప్పుకుంటూ, ప్రపంచాన్ని మరిచి, తింటూ బ్రహ్మానందంగా వున్నారు వాళ్ళు కూతురు ఆ ప్రక్కన కూర్చుని తనూ రొట్టె నవ్వుతూ వుంది

''రేయ్ !'' దొరగారు అరచారు నౌకరు కుర్రాడు గజగజలాడుతూ పరుగెత్తి వచ్చాడు దొరగారు తర్జనితో అటు చూపి— 'వాళ్ళ దగ్గర కెళ్ళి రొట్టెలు కొనుక్కురారా ఎంత డబ్బయినా సరే' అని దొరగారు ఆర్డరు ఇచ్చారు కుర్రాడు అటు వురికాడు క్షణాల్లో

ఆకలి ! ఘోరమయిన ఆకలి !

అబ్బ ! ఎంత ఆకలిగా వుంది !

క్షణాలలో – ఒక రొట్టె పట్టుకు వచ్చి ఇచ్చాడు దొరగారు పంపిన, కుర్రాడు దాన్ని ఆబగా నమిలి, తృప్తిగా త్రేన్చి, నీళ్ళు తాగి బ్రహ్మానందం అనుభవించారు అది సజ్జరొట్టె!

''రేయ్ !'' అన్నారు దొరగారు కుర్రాడు వినయంగా శరీరం వొంచి నిలబడ్డాడు

''ఈ వంద నోటుని తీసుకెళ్ళి వాళ్ళకిచ్చి రారా థాంక్స్ చెప్పి'' తృప్తిగా, ఆదరంగా, వంద నోటుని అందించారు దొరగారు ఆ నోటు పట్టుకెళ్ళిన కుర్రవాడు, క్షణాల్లో బంతిలా తిరిగి వచ్చి, ఆ నోటుని తిరిగి దొరగారికి అందించాడు ''వాళ్ళు ఎంత చెప్పినా, డబ్బు పుచ్చుకోలేదు సార్ వాళ్ళు అంతే !'' అన్నాడు

దొరగారు ఆశ్చర్యంగా శూన్యంలోకి చూసారు ఏదేదో అన్పించి మనసు అదోలా అయింది

ఆ మగాడూ, ఆడదీ, పిల్లతో, సామాను సర్దుకుని, అక్కడ్నించి వెళ్ళిపోవటానికి తయారవుతున్నారు బంగళాలో జనాలు నిద్రలు లేస్తున్నారు. త్వరలో పేకప్ చేసుకుని తిరుగు ప్రయాణాన్కి సిద్ధమవుతున్నారు వెంటనే విశాఖపట్నంలో వాలకపోతే ప్రాణాలు నిలిచేట్టు లేవు ! దొరగారు ఇంకా ఆశ్చర్యం నుంచి బయటపడక ముందే, సూర్యుడు తూర్పు దిక్కున ఎర్రరంగు పులమటం మొదలు పెట్టాడు ★